# ఉభయ భ్రష్టత్వం

గురునాధానికి వయస్సుమళ్ళింది. ఆస్తుకొంచేమో-గొప్పో ఉంది కాని సంతానంమాత్రం శూన్యం. తనకయితే ఏలూరిపిల్లవాడ్ని పెంచకోవాలని ఉంది. కాని భార్య రందమ్మ, ఊఁ అన్లా. రంగమ్మకు పూర్తిగా మేనకోడలు శాంతను దగ్గర పెట్టుకోవాలని సంకల్పం అందుచేత గురునాధం తలపు ఊగులాటల్లోకి వచ్చింది. మగపిల్ల వాడయితే కాస్త తులసీదళం నోట్లో వేస్తాడనీ, కుటుంబం నిలుపుతాడనీ గురునాధం ఆశ. కాని ఆయన రంగమ్మని ఎదిరించి యేపనీ చేయలేదు. లేకపోతే దత్తతమునుపే జరిగిపోయేది. ఎట్లాగయినా ఆమెను ఒప్పించాలని ఆలోచిస్తున్నాడు. శాంతను కూడా చేర్చేపద్దతుంటే తప్పక అంగీకరిస్తుందని అనుకున్నాడు. భోజనసమయంలో-

గురునాధం: ఏమే! చూడు, మీ శాంతకి ఎన్నోయేడు ఇప్పుడు?

రంగమ్మ: అలా అడుగుతున్నారేం? ఎప్పుడూ లేందీ!

గురు: ఆ!- అసలు కనుక్కుందామనీ.

రంగ: ఆ:-వద్దీ సంగతి చెప్పండి, చెప్తా.

గురు: మొన్న ఏలూరినుంచి తీసుకురాలా-అతనికి యీడో, కాదో తెలుసుకుందామని.

రం : ఆ– ఊఁడే, ఆ ప్రస్తావనంతా ఎందుకూ ?

గురు : చెప్తా. కాంతను ఆ అబ్బాయికిచ్చి చేస్తే బాగుంటుందేమోనని నాకు ఆలోచన కాంత మనయింటికి రావటం నీకు యిష్టమేగా ? ఏమంటావ్ ?

రం : (ముఖంలో సంతోషం) అలాగే కానివ్వండి.

గురు : ఇది ఖాయమేనంటావా ?

రం : ఆ. అయితే ఒక్క విషయం మిమ్మల్ని ఏదో ఉద్ధరిస్తాడని నా పేర ఉన్న ఆస్తి అంతా ఆయన పేర పెట్టే మాపని మట్టమవుతుంది. కాబట్టి యీ ఆస్తి పెళ్ళివరకు నాపేరనే ఉండాలి. వివాహ సమయంలో ఆ ఆస్తిలో సగం పిల్లపేరున, మూందున్న మండువాయిల్లు పిల్లవాడిపేరన పెట్టవచ్చు. ఇలాగని చెప్ప వారు ఒప్పుకుంటే పిల్లల్ని తీసుకురండి. నా అభ్యంతరం లేదు.

గురు : ఇదీ బాగానే ఉంది మంచి రోజు చూసి సెటిలు చేసుకొస్తా.

* *     * *     * *

శేషగిరిరావుగారు చాలా పెద్దవాడు. సాధారణ కుటుంబీకుడు. భార్య గతించింది. కలెక్టరాఫీసులో ఉద్యోగం చేసి రిటైరయ్యాడు. ఇద్దరు కొడుకుల్లో గోపాలరావు పెద్ద సత్యం రెండోవాడు. గోపాలరావు అత్తారిల్లు ఊళ్ళనే మామగారు చెప్పిందే మనువాక్యం శేషగిరిరావు గారికీ గురునాధంని బాల్యంనుంచి మంచి స్నేహం. ఒకరంటే ఒకరికి గట్టినమ్మకం, ఆప్యాయం అనుకున్న ప్రకారంగానే గురునాధం ఏలూరు వచ్చి శేషగిరిరావును కలుసుకున్నాడు. శేషగిరిరావుకు ఉండే నమ్మకంమూలాన గురునాధం ఆస్తిసంగతి చెప్పినట్లే ఒప్పుకుని, కాగితాల

విషయం కదల్చలేదు. శేషగిరి వచ్చాని పేరు దత్తత ఇవ్వటం ఖాయం భారం అంతా మీదే నాకన్నా నీకే ఎక్కువ ప్రేమ, బాధ్యత అని చెప్పాడు సరే అనిపించుకుని యింటికి తిరిగి వచ్చారు గురునాథం.

* *    * *    * *

దత్తతకోసం తొందరపడుతున్నాడు గురునాథం. 'పెద్దవాడు' అందులో అస్వస్థత ఎవ్వరేం చెప్పగ ఏ క్షణంలో ఏమి రానుందో! తలపెట్టిన కార్యం సానుకూలం అయితే దిగులుండదు. వంట్లో అనారోగ్యం మూలంగా వివాహం తర్వాత జరుపుదామని నిశ్చయించారు. దత్తత లగ్నం కూడా త్వరలోనే కుదిరింది. అందరికీ లేఖలు పంపారు. బావమరిది పిల్లలు ముందుగానే వచ్చారు పనులు చక్కబెట్టటానికి. దత్తత రెండు దినాలుండనగా శేషగిరిరావు గోపాలరావు, అతని భార్య, సత్యం, ఇంకాకొంతరు బంధువులు వచ్చారు. గురునాథంపని మరీక్షీణంగా ఉంది. దత్తత అని ఏదో మొక్కుబడిలా నెరవేర్చారు. దత్త స్వీకారపత్రం కూడా వ్రాయలేదు. నెమ్మదిమీద వీలునామా అవీ వ్రాయిద్దామనుకున్నాడు శేషగిరిరావు.

రంగమ్మ తన మేనకోడల్ని క్రొత్తచుట్టా లందరికీ చూపించింది "పిల్లకేం చందనంబొమ్మలా ఉంది. చిలకా గోరింకల్లా ఉంటారు గురునాథంగారికి కులాసాగా ఉండే ఆమూడుముళ్ళు కూడా పడిపోయేవి" అన్నారు అందరూ, ముఖస్తుతిగా సత్యం రెండోయేడు ఇంటర్మీడియట్ ప్యాసయ్యాడు. వయస్సు పద్దెనిమిది బస్తీజీవితం బాగా తెలిసినవాడు. చక్కని రూపురేఖలు కలవాడు పల్లెటూరి పద్ధతినే పిల్లని పిల్లవాడికి చూపెట్టేందుకు అమ్మలక్కలు హంగామా అంతా చేశారు. శాంతకి పద మూడేళ్ళు లావుగా, చామనచాయగా ఉంటుంది. పెద్దబాలశిక్ష చదివింది. ఇంగ్లీషు అక్షరాలు కూడా రావు రూపురేఖల్లో ఆకర్షణ తక్కువ తలెత్తి

చూశాడు సత్యం వధువును సత్యం ప్రథమదర్శనంలోనే వైముఖ్యం హేయం కల్గినాయి మధురభావాలకు నిలయమైన తన మనస్సుకు శాంతను తాను స్వీకరించాలనే భావం తగులగానే, బెద్దగిరవాటుకు తెనె పట్టునుంచి విజృంభించే తేనెటీగలవలె సత్యాన్ని వివిధ ఆలోచనలు చుట్టుముట్టాయి. తల వాల్చి ఏమీ మాట్లాడకుండానే కూర్చున్నాడు. నిగ్గు కాబోలని సమర్థించారు అమ్మలక్కలంతా క్రమంగా ఎవరి గ్రామాలకు వారు చేరుకున్నారు. శాంత తల్లి తండ్రులుకూడా వెళ్ళిపోయారు. సత్యం, గురునాథం, రంగమ్మ మిగిలారు

* * * * * *

వేసవికాలం సెలవల తర్వాత సత్యాన్ని బి ఎ చేర్చటానికి గురునాథం నిశ్చయించాడు. సత్యం పెంపుడు తల్లి తండ్రులకు అనుగుణంగానే ఉంటున్నాడు శేషగిరిరావు కాలంచేశాడని హఠాత్తుంగా కబురు వచ్చింది. సత్యం ఏలూరు వెళ్ళి కర్మ అయిన తర్వాత తిరిగి వచ్చాడు. గోపాలరావు మామగారి సలహాతో ఆస్తినంతా భార్య పేర పెట్టించేశాడు వెంటనే.

సత్యం కాలేజీలో చేరాడు ప్రతివారం వచ్చి గురునాథంన్ని చూస్తూనే ఉన్నాడు. సత్యానికి శాంతవిషయం గుర్తువచ్చినప్పుడల్లా బల్లెపు పోటులా ఉండేది. క్రమక్రమంగా శాంతమీద జుగుప్స ఎక్కువవుతోంది. సత్యానికి ఇష్టంలేదని రంగమ్మపిన్నితో చెపుదామనుకున్నాడు కాని తగిన ధైర్యం లేదు. అయినా ముందుగా తన అన్నతో చెప్పిచూద్దామనుకున్నాడు. ఒకమారు వెళ్ళినప్పుడు అన్నతో చెప్పాడు. దసరా సెలవలకు ఏలూరు వెళ్ళినప్పుడు గురునాథానికి యీ విషయంచెప్పమని అన్నని కోరాడు. గోపాలరావు తను జోక్యంకలుగ చేసుకోవటం మంచిదికాదని జవాబిచ్చాడు: నిరాశతో సత్యం తిరిగి వచ్చాడు.

గురునాధానికి ఎక్కువ అనారోగ్యం ఏర్పడింది. స్పృహకూడా తగ్గిపోతోంది. ధారకంకూడా పోవటంలేదు. పరిస్థితి ప్రమాదంగానే ఉన్నది. వెంటనే అన్నకు టెలిగ్రాం యిచ్చాడు. అప్పటికి మామసలహా మీద గోపాలరావు వచ్చాడు. అప్పటికి గురునాధం ప్రాణం అంత్య దశలో ఉంది. ఇక లాభంలేదని గురునాధాన్ని బయట పెట్టారు సత్యం గ్లాసుతో నీళ్ళు తులసీదళం వేసుకొచ్చి ఉద్ధరిణతో మూడునార్లు పోశాడు అంతే గురునాధం యీ లోకాన్ని వీడి పోయాడు. గోపాలరావు కర్మ పూర్తి అయ్యేవరకు ఉండి తిరిగి ఏలూరు వెళ్ళిపోయాడు.

సత్యానికి అన్ని విధాలా మనోవ్యాకులత ఎక్కువవుతోంది. తనకు సహాయంగా నిల్చేవారు ఎవరూలేరని గ్రహించాడు. కాలి యావన నష్టపడమనుకొని తనకు భూమి, ఇల్లు సంగతి కాగితాం వ్రాత కోతల విషయం, శాంత సంబంధం విషయం రంగమ్మపిన్నితో మాట్లా డేందుకునిశ్చయించుకున్నాడు. ఒకనాడు ఏలాగో ధైర్యం చేసి.

సత్యం : పిన్ని ! వీలునామావిషయం ఏం చేశారు ? దురదృష్ట వశాత్తూ బాబాయి చేతుల్తో జరగకుండా పోయింది.

రంగమ్మ : ఆస్తిఅంతా ఎలాగో మీకేగదా నాయినా ! నేనూ అదే తొందర పడ్తున్నాను శాంత పేరో నీపేరో పెట్టాను. ఇదిగో త్వరలో ఆ మూడుముళ్ళు పడితే నా బాధ్యత తగ్గుతుంది మనలో మాట మన శాంతని చూశావుకదూ ?

సత్యం : (ముఖంలో కొంత నిరుత్సాహం) అవును, పిన్ని అదే నీకు చెప్దామనుకున్నా.

రంగ : మీబాబాయికి కల్యాణం చూసే భాగ్యం లేకపోయింది.

సత్యం : (ముఖంలోబాధ–అధైర్యం) కాదు, పిన్ని ఆసంబంధం నాకు అంత యిష్టంగా లేదు.

రంగ : (కోపం—ఆశ్చర్యం) ఆఁ ! నిజంగా ? ఇదెప్పట్నుంచి ? నా ప్రయత్నం బూడిదపాలు చెయ్యాలనుకుంటున్నావా ?

సత్యం : మొదటే చెప్దామనుకున్న పిన్ని.

రంగ : పిన్ని, పిడుగూ ! ఎందుకు మాటవిననివాడికి ? ఇదుగో ఆలోచించు ! కాంత మనయింట ఉంచేనే ఆస్తి నీతో ఉంటుంది.

సత్యం ; అదేం పిన్ని ? మీకు సగం నాకు సగం సగం నాకు వ్రాసియివ్వండి దత్తుణ్ణికాబట్టి.

రంగ : ఎవరికి దత్తుడివి ? మేం ముందే చెప్పాం మీ వాళ్ళతో కాంతని చేసుకోక పోతే నీకు యింట్లోది పూచికపుల్ల కూడారాదు. బాగా ఆలోచించు.

సత్యం : అలా అంటావేం, పిన్ని ? దత్తతయ్యే ! కర్మచేస్తినయ్యే ! ఇంకా ఎవరికంటా రేమి, కాంతను నేను చేసుకోలేని మాట నిజం.

రంగ : నీవు ఏంచేసుకున్నాసరే కాంతను పెళ్ళిచేసుకుంటేనే ఆస్తి అంతే నీకు కాగితాలు పత్రాలు ఏమీ లేవు వ్రాసికూడానే నివ్వడు ఇవ్వలేను.

సత్యం : అంతేనా ? నాకు ఇష్టంకాని కాంతను చేసుకోను.

రంగ : అలాగయితే నీ దారి నీది. మాదారి మాది.

* * * * * *

నిస్సహాయి సత్యం ఎట్టి లిఖితాధారంలేదు. అన్న పిత్రార్జితంలో పిలికకూడా రానివ్వడని తెలుసు సత్యం తన పెట్టె తీసుకొని రంగమ్మకి నమస్కరించి కృంగిన హృదయంతో విశాలవిశ్వంలోకి పయనమయ్యాడు.